నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

సోమవారం 30 అక్టోబర్ 2023 | MONDAY, OCTOBER 30, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు : 12 PAGES


## లక్ష మెజార్టీతో గెలువాలని..



- మంత్రి కేటీఆర్‌కు నామినేషన్ ఫీజు రూ.10,116 అందజేత
- అభిమానం చాటుకున్న వికాస్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు

.. 3లో

మంత్రి కేటీఆర్‌కు నామినేషన్ ఫీజు రుసుము అందిస్తున్న బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు సిఖిందర్



### పింఛన్‌తోనే పొట్టగడుత్తున్నది

పొద్దంతా కూర్చుండి బీడీలు చుడితే రూ.500 వస్తలేవు. రోజు కూలీ రూ.వందనే వత్తుంది. నెలకు రూ.రెండు మూడువేలు అత్తలేవు. పనికూడా ఉంటలేదు. బీడీల పని అంతంత మాత్రమే. చిన్నప్పటి నుంచి బీడీల పని మీదనే బతుకుతున్నం. వచ్చే కూలీ పెరిగిన ఖర్చులకు సరిపోతలేదు. కేసీఆర్ సారు మా మీద దయచూపిండు. వయసుతో పనిలేకుండా నెలకు రూ.2,016 పింఛన్ ఇయ్యవట్టి పొట్టగడుత్తున్నది. బట్టపొట్టకు మంచిగ బతుకుతున్నం. సారు మళ్లత్తనే మాకు బతుకుదెరువుంటది. లేకుంటే బీడీల మీద బతుకుడు కష్టమే. మగోళ్లంతా సాంచాలు నడిపిస్తుండ్రు. వాళ్లకు బతుకమ్మ చీరెలతో పగార మంచిగస్తది. కేటీఆర్ సార్ ఇక్కడుండబట్టే సాంచాలు, బీడీ కామ్‌గార్లకు చేతినిండా పనుంటంది. పొగచూరిన మాబతుకుల్లో సర్కారు ఆసరా అయ్యింది.

**- సోమిశెట్టి సౌజన్య, బీడీ కార్మికురాలు (సిరిసిల్ల)**



# బీడీ కార్మికుల్లో జీవనభృతి వెలుగులు

.. 6లో



- ఉపాధి లేక కార్మిక కుటుంబాల పస్తులు
- స్వరాష్ట్రంలో ఆదుకున్న బీఆర్ఎస్ సర్కారు
- ప్రతి నెలా రూ.2016 పింఛన్
- కొత్తగా టేకేదార్లకు అమలు
- మరో ₹వెయ్యి పెంపునకు సీఎం కేసీఆర్ నిర్ణయం
- వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమలు చేస్తామని ఇటీవలే ప్రకటన
- కార్మికులు, టేకేదార్లలో హర్షాతిరేకాలు
- రాష్ట్రంలో జగిత్యాల జిల్లాకే అధిక మేలు
- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 1,44,653 మందికి ప్రయోజనం

### నాడు పుర్రె గుర్తుతో ఆగమైన బీడీ పరిశ్రమ

ఒకనాడు ఓ వెలుగు వెలిగిన బీడీ పరిశ్రమ, సమైక్య రాష్ట్రంలో కుచించుకుపోయింది. ముఖ్యంగా కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం బీడీ కట్టలపై పుర్రెగుర్తు, శవం గుర్తులు ముద్రించి మహిళలకు ఉపాధి లేకుండా చేయడంతో పాటు వేలాది కుటుంబాలను చీకట్లోకి నెట్టేసింది. ఆదాయం లేక ఇల్లు గడవని దుస్థితిలోకి వెళ్లిపోగా, రాష్ట్రంలోని బీఆర్ఎస్ సర్కారు వారికి వెలుగురేఖగా నిలిచింది. పని కంటే ముందుగా సాయం చేయాలని భావించి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే కార్మికులందరికీ జీవన భృతి కింద నెలకు ₹1000 పింఛన్‌ను అమలు చేసి జీవితాల్లో వెలుగులు నింపింది. దానిని 2018 నుంచి రూ.2016కు పెంచడం, కొద్దిరోజులుగా టేకేదారులకు సాయం చేస్తుండడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 1,44,653 మందికి లబ్ధి కలుగుతున్నది. అయితే, వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి మరో ₹వెయ్యి పెంచుతామని ఇటీవలే సీఎం కేసీఆర్ ప్రకటించగా, కార్మికులు, టేకేదార్లు సంబురపడుతున్నారు. తమ జీవితాలకు ఆర్థిక భరోసానిచ్చిన దేవుడు కేసీఆర్ అంటూ కీర్తిస్తున్నారు.

**- రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ)**

.. 12లో

వేములవాడ రూరల్: శాత్రాజుపల్లిలో ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు



## ఎములాడ గడ్డపై గులాబీ జెండా ఎగురవేద్దాం

- ముచ్చటగా మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేద్దాం
- సేవ చేసేందుకే మీ ముందుకువచ్చా..
- ఒకసారి అవకాశం కల్పించండి
- మీ మధ్యే ఉంటూ.. సమస్యలన్నీ పరిష్కరిస్తా
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- శాత్రాజుపల్లి, నాంపెల్లిలో ఇంటింటా ప్రచారం

.. 12లో

## కాంగ్రెస్‌కు ఓటేస్తే టార్చ్‌లైట్ కొనుక్కోవాల్సిందే..

- సంక్షేమ పథకాలను కూడా ఆ పార్టీ నేతలు ఓర్వడం లేదు
- ఎంపీగా గెలిచి 'బండి' చేసిందేమీలేదు
- ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్



మల్యాల: రాజారాంలో ర్యాలీగా వస్తూ ప్రజలకు అభివాదం చేస్తున్న చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

## 3 గంటల కరెంటిచ్చే కాంగ్రెస్సా..? 24 గంటలిచ్చే బీఆర్ఎస్సా

### ఎవరు కావాలో మీరే నిర్ణయం తీసుకోండి

- ఢిల్లీకి గులాం చేసే కాంగ్రెస్, బీజేపీలు మనకు అవసరమా..?
- వాళ్లు అభివృద్ధి నిరోధకులు.. పథకాలకు అడ్డుపడుతున్నరు
- వచ్చే ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పండి
- చొప్పదండి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్



వేములవాడ పట్టణంలోని 11వ వార్డులో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్

.. 3లో